
# పాపం! పసివాడు!



## మాదిరెడ్డి సులోచన

ఆ రోజు స్నేహితులందరూ ఊరు నుండి తిరిగి వచ్చారు. సెలవులు యెలా గడిపారనీ ఒకరినొకరు ప్రశ్నించుకుంటుండగానే సాయంకాలం అయింది. అందరము ఇంటర్ సీనియర్ చదువుతున్నాము. అజిత్ నా వంక ఎగా దిగా చూశాడు.

"ఏమిట్రా అలా చూస్తున్నావ్?" అన్నాను.

"అబ్బ! చీర కడితే అచ్చు జయప్రదలా ఉంటావ్." అన్నాడు.

"ఏడ్చినట్టుంది. యెప్పుడూ జయప్రద ప్యాంటు వెయ్యనట్టు. ఒరేయ్ రాజా! ఏజెంట్ గోపీ సినిమాలో ప్యాంటు, షర్ట్ వేసుకున్న జయప్రద నీలాగే ఉందిరా. కాకపోతే పఫ్ స్లీవ్స్ అనుకుంటాను." అన్నాడు కాశ్యప. నా తల తిరిగి పోయింది. నేను సినిమాలు చూస్తాను. మంచి పాటలయితే గుర్తుంటాయి కాని, జయప్రద ప్యాంట్సు జయసుధ జాకెట్లు గుర్తుండవ్! మా కాశ్యపను నిదురలో లేపి ఏ సినిమాలో జయప్రద ఏ డ్రస్సు వేసుకుందో, ఆమె నటించిన సినిమా లెన్ని, నటించబోయేవి యెన్ని రెండెక్కలంతా చెప్పేస్తాడు.

వాడిని మొద్దా అన్నా, బుద్దూ అన్నా ఊరుకోడు కాని జయప్రద యాక్షన్‌ను యెవరయినా విమర్శిస్తే కుస్తీకి తయారు.

"ఒరేయ్...ఒరేయ్ సన్యాసీ! అంత పెద్ద కాంప్లిమెంటు ఇచ్చాము కదరా. అలా కీలం కొట్టిన రాయిలా నిలబడ్డావేం?" అన్నాడు అజిత్.

"మరి నన్నేం చేయమంటావురా?" అన్నాను. ఊర్లో నెలపట్టున ఉండి, గడ్డ పెరుగుతో తిని కాస్త ఒళ్ళు చేసి, బుగ్గలు వచ్చిన మాట నిజమే. ఊరి మంగలికి నా తల అప్పగించటం ఇష్టంలేక జులపాలు పెంచాను. అంత మాత్రం చేత జయప్రద నయిపోయానా!

"ఒరే, ఒరే రాజా! ఉత్త రాజావి కాదు దిల్‌కా రాజావి. సెనోరిలో మంచి ఇంగ్లీష్ పిక్చరుందిరా" అన్నాడు కాశ్యప.

"ఏమిటి! కథ జయప్రద సినిమా వదిలి ఇంగ్లీషు సినిమా అంటున్నావ్?" అన్నాను ముఖం కడుగుతూ.

"అన్నీ చూశాంరా! కాదనకు, మనము ముగ్గురమే. మిగిలిన వాళ్ళు అప్పుడే తిరిగి పోయారు" అన్నాడు అజిత్.

మా గదిలో కాస్త అడగ్గానే క్యారియర్లు, కోవా పాలు లేకుండా డబ్బు పంపేది నా ఒక్కడికే.

"ఇళ్ళ కాడ నుండి వచ్చినా, మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు" అన్నాను నవ్వేస్తూ.

'మా నాన్న స్పెషల్‌గా సహా లెక్కెట్టాడా?' కాశ్యప దిక్కుముఖం వేశాడు.

"మా అన్న వెళ్ళాక పంపుతానోయ్ అని టికెట్టు కొనిచ్చాడు" అన్నాడు అజిత్, తన ఆర్థిక స్థితి యెలా ఉందో తెలుపుతూ.

"అలాగే బాబూ! అలాగే" అన్నాను.

మిగతా ఇద్దరూ హుషారుగా తయారయ్యారు. అమ్మ పుట్టిన రోజు నాడు కుట్టించిన డబుల్ నిట్ ప్యాంట్ వేసుకున్నాను. తెల్లగా పాల నురుగులా ఉంది. హాండ్లూమ్‌లో కొన్న షర్ట్ వేసుకున్నాను. షర్ట్ కాస్త పొట్టిదయినా అందంగా ఉంది.

"అబ్బ! అచ్చు ఉమెన్స్ కాలేజి శాల్తీలా ఉన్నావ్" అన్నారు స్నేహితులు. అందరం బయలు దేరాము.

సెనోరికి వెళ్ళాలంటే మహా యజ్ఞం చేసినట్టు లెక్క. రెండు, మూడు బస్సులు మారాలి. మారి వెళ్ళినా వచ్చేటప్పుడు మహా అవస్థగా ఉంటుంది. అక్కడ బస్సులు, ఆటోలు దొరకవు.

యువకుల ఉత్సాహం ముందు నిరాశా, నిస్పృహలు అన్నీ దిగదుడుపే. కావలిస్తే నడిచి వచ్చేద్దాం అనుకుని బయలుదేరాం.

కబుర్లు చెప్పుకుంటూ సినిమా చూశాం. యాక్షన్, థ్రిల్లింగ్, ఫొటోగ్రఫీ తప్ప కథ అర్థం అయింది లేదు. అనుభూతి మిగిలింది లేదు. అందరూ అంటేకాని

వాళ్ళు చెబితే చులకన అయి పోతామను కుంటారేమో. నా అమ్మతో ఓ అవార్డు సినిమాకి వెళ్ళాను. నాకెన్నో ప్రశ్నలు ఎదురయ్యాయి.

"పనివాడు బలవంతంగా రేప్ చేస్తే అవార్డ్ ఏమిటి?" అన్నాను.

"నీకింకా ఏం తెలియదు రాజా! నోరు మూసుకో" అన్నది.

నోరు మూసుకునే వయసు కాదు.

"ఒక పని చేయాల్సింది అమ్మా, పనివాడి కన్ను చెదరగొట్టి హీరోయిన్‌ను నాయికగా పెట్టాలి" అన్నాను.

"నీముఖం! హీరోయిన్, నాయిక రెండు ఒకటే ఊర్కో" అంది అమ్మ.

మరి కాసేపటికి మరో డౌట్ వచ్చింది.

"అమ్మా! ఆ కథానాయకుడేం తప్పులేదు కదా. యెవడో బలవంతంగా పాడుచేస్తే ఆత్మహత్య చేసుకోవటం ఏమిటి? అంత అన్యోన్యంగా ఉన్న భర్త ఆమె కష్టాన్ని అర్థం చేసుకోలేడా?" అన్నాను ఆవేశంగా.

"అర్థం లేనిది సినిమా! అర్థం, పర్థం తెలియనిది అవార్డు సినిమా. ముందు నువ్వు నోరుమూసుకో" అన్నది కోపంగా.

"అది కాదమ్మా; సమాజంలో రేప్ ఒక్కటే సమస్య కాదు కదా..." అని ఇంకేమో అనబోయి, అమ్మ రౌద్రాకారం చూచి, మిగతా సినిమా చూచాను.

పెద్ద అన్నీ అర్థం అయినట్టు చూస్తేనే మావాళ్ళు హీరోలు! వాళ్ల ముందు నేను జీరోను కావటం ఇష్టం లేక ఊరుకున్నాను.

"అన్నా! హీరో బ్యూటిఫుల్‌గా యాక్ట్ చేసాడు.."

"హీరోయిన్ యెంత సెక్సీగా ఉందని..."

నేను నోరు మూసుకున్నాను. నాకు అర్థంగాని విషయం మాట్లాడటం అంత మంచిది కాదు.

ముగ్గురం వచ్చి బస్ స్టాండులో నిల్చున్నాము.

గుడిలో గంట వాయించినట్టు, ఫర్లాంగు దూరం నుండే రెండు గంటలు వాయించేస్తున్నాడు కండక్టర్. ఒక బస్సు రెండు బస్సులు వెళ్ళిపోయాయి. మా గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి.

రాత్రి పదిగంటలు దాటిపోయింది.

మాతో పాటు మరో పది మంది నిల్చున్నారు.

"ఇంతమందిని ఆకమడేట్ చెయ్య లేక డబుల్ బెల్ కొడుతున్నాడు. మనము కాస్త దూరంగా డిస్పర్స్ అయి నిలబడదాము." అన్నాడు అజిత్.

"అవును, ఇందాక ఆకార్నర్‌లో ఆపాడు. అటు, ఇటు నిలబడితే బస్సు ఆపవచ్చు." అన్నాడు కాశ్యప్.

ఒక ఇంట్లో మూడుమూటలు, కలవవు. ముగ్గురు వ్యక్తులు ఐక్యతగా ఉండరు కాని ఇలాంటి చోట్ల భాయి, భాయి అంటారు. నలుమూలలా నల్గురం నిలబడ్డాము.

ఈ సారి మా ఉపాయం ఫలించలేదు. డ్రైవర్ ఫుల్ స్పీడ్‌తో తీసుకెళ్ళిపోయాడు బస్సుని. ఉస్సురంటూ ఇంకాస్త ముందుకు వచ్చి, చెట్టుని ఆనుకుని నిల్చున్నాను. నడిచినా ఈపాటికి పాట్నే చేరుకునేవారము. ఊళ్లో తిన్న తిండి, కాళ్ళు పీక్క పోతున్నాయి.

"డూ యు వాంట్ లిఫ్ట్!" ఓ బొంగురు గొంతు వినిపించింది. అదిరిపడి అటు, ఇటు చూచాను. అందమైన ఫియెట్ కారుంది.

కారు ఖాళీగానే ఉంది. ఏకు ఏనుగు యెక్కినంత సంబరంగా ఉంది. ఆలస్యం చేస్తే అతను వెళ్లిపోతాడేమోనని భయం కల్గింది. గబాల్న ముందటి తలుపు తీసుకుని కూర్చున్నాను.

"వెనుక నా ఫ్రెండ్స్ ఉండిపోయారు." అన్నాను దిగులుగా.

"అమ్మాయిలా, అబ్బాయిలా?" అన్నాడు ముద్దుముద్దుగా.

"అబ్బాయిలే" అన్నాను. ఏదో వెగటు అనిపించింది.

"అబ్బాయిలయితే వాళ్ళేవస్తారు చిలుకా! డోంట్ వర్రీ." అని కార్ స్టార్ట్ చేశాడు. ఆపి దూకేద్దామన్నంత ఆవేశం కల్గింది.

చింత నిప్పుల్లా కణ కణమంటున్నతని కళ్ళు చూచి అదిరిపోయాను. "డోర్ పడ లేదు." దాదాపుగా నా పైన వాలి డోర్ వేశాడు. అప్పుడు గ్రహించాను, చిత్తుగా త్రాగి ఉన్నాడని. అలాంటి వాసన మా మద్రాసు తాతయ్యగారి దగ్గర వచ్చేది.

"నీ పేరు ?"

"రాజ..." అన్నాను, వెనక్కుచూస్తూ. అప్పటికే మా వాళ్ళు కనుమరుగు అయి పోయారు.

"రాజలక్ష్మి, రాజశ్రీయా?" భళ్ళున నవ్వాడు.


నేను భయంగా చూచాను. అతను చిన్నగా నవ్వి నా భుజాల చుట్టూ చేతులు పోనిచ్చాడు.

నేను దూరం జరుగబోయాను.

"అయ్యావ్ ఏపాలసి, మనకు లైఫ్ ఓన్స్. దాన్ని ఎంజాయ్ చేయాలి. నీలాంటి లేత గువ్వలంటే భలే ఇష్టం."

ఒక్కసారి నాకు ఒళ్ళు జలదరించింది. మొన్న ఒకరోజు మా పూరి కర్ణంగారి అబ్బాయి చెప్పిన 'హూమో సెక్సువల్' కంటాక్ట్స్ గుర్తుకు వచ్చాయి. చాలా దేశాంలో మగవారు అందమైన అబ్బాయిలను ఇష్టపడతారట.

"యెందు కంతగా బెదురుతావ్! మన



విజయ
మాస పత్రికలో
సంచలనం సృష్టించిన
శ్రీప్రసాద్
చారిత్రాత్మక నవలలు
ఆర్యచాణక్య ..10.00
రోషనారా ..8.00
అప్పాజీ ..10.00
యుగంధర్ ..12.00
ఇప్పటికే
వేయి కాపీలు పైగా
అమ్ముడై
మీ అభిమానాన్ని
చూరగొన్న పుస్తకాలు.
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్-విజయవాడ-2


# పాపం ! పసివాడు !

విలువలు చాలా దరిద్రంగా ఉన్నాయి. ఆకలి వేస్తే అన్నం తినటం లేదా? సెక్స్ అలాంటిదే. నేచురల్ అర్జ్! సైంటిఫిక్ యాక్ట్" అతని చేతులు భుజం నుండి క్రిందికి పాకుతున్నాయి.

మెల్లగా చేయి తీసివేశాను.

అతను ఫక్కున నవ్వాడు. బ్రాంది, సిగరెట్టు కంపు మిళితమై కడుపులో తిప్పినట్టు అయింది.

"యెంత ఒత్తయిన జుట్టో. ఒదులుగా జడలు అల్లుకుని మల్లెలు పెట్టుకో...నా లాంటి రసికుడు గుమ్మెత్తి పోడూ?" నా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి నిమిరాడు.

నాకు కంపరంగా ఉంది. అసామాన్య మనస్తత్వం గలవారు, మగవారిని ఆడవారుగా, ఆడవారిని మగవారుగా సంబోధిస్తారట. అలా అలంకరించి తృప్తి పడతారట.

"నాతో పాటు కాశ్మీరుకు వస్తావా?" నా తొడ నలిపేశాడు.

"అబ్బా!" అని మూలిగాను, ఇదెక్కడి కర్మరా బాబా అనుకుంటూ!

"నొప్పి పుట్టిందా!" తల దగ్గరగా లాక్కుని బుగ్గ మీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

నాకు కడుపులో తిప్పినట్టు అయింది.

"అదేమిటి పిల్లా! నీకు కొత్తా! రాయిలా కూర్చున్నావేం?" అన్నాడు నన్ను వాటేస్తూ. కారు రోడ్డు మీద 'నాగిని నృత్యం' చేస్తోంది.

"మిన్నో పిట్ట దొరికిందిలే! నన్నే చిత్తు చేసింది" అంటూ అసభ్యంగా మాట్లాడుతున్నాడు.

అప్పుడు అతని అంతర్యం పూర్తిగా అర్థం అయింది. అతను నన్ను అమ్మాయి అనుకుంటున్నాడులా ఉంది. అందుకే పిల్లా, మల్లె పూలు అంటున్నాడు.

"నా స్నేహితులను తన్నాలి. ఏ క్షణంలో జయప్రద అంటూ పేరు పెట్టారో గాని, ఈ ముసలి నన్ను అమ్మాయి అనుకుంటున్నాడు. కర్మ! రేపు కాలేజీకి వెళ్ళగానే అనవసరంగా అధ్యాపకులు తిట్టని... కాదు... మొదటి నెల పరీక్షలో అన్ని ప్రిపేర్ గాని ప్రశ్నలేరాని. అంతకు బాధపడే ప్రబుద్ధులు కారు. ఆఁ...

## నాడు - నేడు

అలనాడు
ఒక పరాశరుడు
మత్స్య గంధిని
యోజన గంధిగా మార్చాడట
నేడు
పలువురు పరాశరులు
ఒక యోజన గంధిని
మత్స్యగంధిగా మారుస్తున్నారట
వింత చిత్రం !

— ఎస్. రాజేశ్వరి

యింటినుండి నువియార్డర్ ఆలస్యంగా రావటం మూలాన ఇంటి సుందరి ఈ వెధవల్ని చూసి మూతి తిప్పకోని..." అని శాపనార్థాలు పెడుతున్నాను. నా శరీరం చుట్టూ ఇనుపచువ్వలా బిగుసుకు పోయిన చేతులు చూసి అరవబోయాను. కారు పరేడ్ గ్రౌండ్ దగ్గర నిర్మానుష్యమైన చోట ఆగి పోయింది. నాకు వణుకు పుట్టింది.

"నీకు ఫారన్ నైలెక్స్ చీరలు, స్ప్రే సెంటు. ఏం కావాలో చెప్పు..." అంటున్నాడు. బలమంతా కూడదీసుకుని విదిలించాను. కారు పడుతుంటే ఇద్దరం స్వర్గ ద్వారంలో పడే వారమే.

పుణ్యాత్ముడు కారు ఆపాడు.

"మీ నైలెక్స్ చీరలు, పుష్పాలు మీ అమ్మాయిలుంటే ఇచ్చుకోండి. నాకు అక్కలు, చెల్లెళ్ళు లేరు. మా అమ్మ కట్టుకోదు." అన్నాను కోపంగా.

అయ్యగారి నిషా కాస్త దిగినట్టుంది.

కళ్ళు నులుపుకుని నా వంక చూచాడు. కళ్ళు పెద్దవి చేసి చూచాడు. "నీ పేరు?" మరోసారి అడిగాడు.

"రాజశేఖర్! కాని, ఇంట్లో రాజా అంటారు. దయచేసి నన్ను బస్‌స్టాండ్‌లో వదిలివేయండి." అన్నాను, బతిమిలాడుతూ.

"ఉఁ... " అతను నన్ను చూస్తూ ఉండి పోయాడు. ఆ తరువాత తలుపు తీసాడు.

"అమ్మాయి వేమో అర్ధరాత్రి ఒంటరిగా, రౌడీలు వెంట పడతారేమోనని లిఫ్టు ఇచ్చాను. దిగు, నేను వెళ్ళాలి

(44 వ పేజీ చూడండి)

70 సంవత్సరాలుగా ప్రఖ్యాతిగాంచిన

## మేనక బ్రాండ్ నువ్వుల నూనె
## A. S. బ్రాండ్ పప్పు నూనె


ఆంధ్ర, తమిళ సోదరులకు విజ్ఞప్తి

ఇతర రాష్ట్రములలోని కొన్ని ముఖ్య నగరములలో, మా అధరైజ్డు డీలర్సుయొద్ద అన్ని సైజులలోను ఆగ్‌మార్కు సీలు డబ్బాలు హోల్‌సేల్‌గాను, రిటైలుగాను దొరకును. రేట్లుకూడా యెప్పటికప్పుడు మాచే నిర్ణయించబడును. గమనించ ప్రార్థన.

మా అధరైజ్డు డీలర్సు:

1. మెస్సర్స్ బాలాజీ ట్రేడింగు కంపెనీ, 25, లేక్ రోడ్, కలకత్తా. ఫోన్ : 469941.
2. మెస్సర్స్ మదన్‌లాల్ మురారిలాల్, L. 7/4, ఖిస్తుపూర్ మార్కెట్టు, జంషెడ్‌పూరు. ఫోన్ : 3219.
3. మెస్సర్స్ యిమ్మడిశెట్టి రామకృష్ణయ్యసన్సు, బరంపురం [గంజాం]. ఫోన్ : 2043.
4. మెస్సర్స్ ఆర్. వి. శ్రీధర్ అండ్ కో., 145, అన్నాపిళ్లెయి స్ట్రీటు, మద్రాసు, ఫోన్ : 25980.
5. మెస్సర్స్ కాంతిలాల్, చున్నీలాల్, ఇత్వారీ, నాగపూరు, ఫోన్ : 42340.
6. మెస్సర్స్ శ్రీ రామకృష్ణా ఏజెన్సీస్, 126, జామ్మా మసీదు స్ట్రీటు, బళ్లారి. ఫోన్ : 2344.

మాన్యుఫాక్చరర్సు: అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట. (A. P.)




# పాపం! పసివాడు!

(18వ పేజీ తరువాయి)

వెళ్లాలి" అన్నాడు. ఈసారి ఆ కంఠంలో కరుకుదనం కత్తులు నూరింది.

డోరు తీసుకుని దూకేసాను. అతని కారు ప్యారడైజ్ వైపు దూసుకు పోయింది.

'అమ్మయ్య' అనుకున్నాను. కర్చీఫ్ తీసుకుని ముఖమంతా గట్టిగా తుడుచు కున్నాను.

'వీడి కంటే రౌడీలు యెవరుంటారు' అనుకున్నాను. అష్ట కష్టాలు పడి బస్ స్టాండు చేరుకుని, ఇల్లు చేరాను. నేనొచ్చాక ఐదు నిముషాలకు నా వాళ్ళు వచ్చారు.

"ఒరేయ్ మిత్రద్రోహీ! కారు దొరక గానే కన్నూ మిన్నూ కానవ్వటా..." కాశ్యప అరిచాడు.

"నీ తలపండు నూనె లేక నున్న నునిగా వెంట్రుకలు రాలి బోడిగుండు కాను. మేమెంత అవస్థ పడ్డామని..." అన్నాడు అజిత్.

వాళ్ళను చూస్తూ ఉండిపోయాను. నా అనుభవం చెప్పనా, వద్దా అని. అమ్మో! చెబితే ఇంకేమయినా ఉందా! నారద వంశ సంభూతులు. నిమిషంలో ఇంకా మిర్చి, మసాలా చేర్చి కాలేజీలో బ్రతుకనివ్వరు.

"మా స్నేహితులు వస్తున్నారని చెప్పరుటోయ్."

"కారు అరిగి పోతుందనటానికి అది నీది కాదు." అన్నారు.

"నాది కాదు కాబట్టే ఇవ్వటం లేదు. నాకిచ్చిందే గొప్పంటే మధ్య మీ గోల ఏమిటి?" అన్నాను.

"ఒరేయ్ మిత్రమా...దోస్త్...ఫ్రెండ్! మనను ఏమనుకున్నావురా?" అజిత్ విల విలలాడు.

"పాపమయినా, పుణ్యమయినా అందరం పంచుకోవాలని." కాశ్యప పూర్తి చేసాడు.

"అయితే నా కాళ్ళ నొప్పులు పంచు కోండి. ఆ తాగుబోతువాడు వస్తే క్కించు కుని, దారిలో దింపేశాడురా" అన్నాను అంతా చెప్పకుండా.

"అమ్మ! అయిందీ. నాకు బస్సు దొరక లేదన్న దిగులు కంటే, నీకు కార్లో లిఫ్టు

కారికిందన్న బాధ తీవ్రంగా ఉండేదిరా. ఐ యామ్ హేపీ" అన్నాడు అజిత్.

ఆరోజు మరి కాసేపు మాట్లాడుకుని విడిపోయాము. మర్నాడు ఉదయం లేస్తూనే మొదటిసారిగా మంగలిషాపు కెళ్ళాను. నా తలనిండుగా రాసి పడిన వెంట్రుకల తీసి హాయిగా రెండు అంగుళాలు కట్చేస్తే

"ఇంకా ట్రిమ్‌గా చెయ్యి" అన్నాను.

"ఏదయినా ఇంటర్వ్యూకు వెడుతున్నారా!" షాప్ అతను అడిగాడు. అతను మ్యాటిక్ తప్పినవాడు. 'పెద్ద పోజ్' అనుకున్నాను.

అందమైన పువ్వుల చొక్కాలు, గళ్ళ చొక్కాలు తీసి దాచేసాను. ప్లైన్ వి. పుడక గీతల చొక్కాలు వేసుకున్నాను.

"ఏమిట్రా ఈ అవతారం..." మా వాళ్ళంతా విరగదీసి మరీ అడిగారు.

"ఏం లేదని కొట్టి పారేసాను."

ఒంటరిగా ఉన్నప్పుడు. ఆ నాటి కారు సంగతి గుర్తుకు వచ్చేది. 'ఎవడో భగ్నజీవి. జీవితంలో దెబ్బతిని ఉంటాడు. పెళ్ళాం చనిపోయిందో, లేక హిడింబిలా ఉంటుందో' అనుకున్నాను.

అనుకోకుండా ఆదివారం ఉదయం అమ్మ, నాన్న దిగారు.

"ఏమిటి నాన్నా!" కంగారుగా అడిగాను, తాత, ఆరోగ్యం ఎలా ఉందోనని.

# పాపం! పసివాడు!

"ఏం లేదురా! మా స్నేహితుని కూతురి పెళ్ళి. తమ్ముని మరీ, మరీ వ్రాశాడు. ఆదివారం కదా, నువ్వూ రా" అన్నారు.

"నేనెందుకు నాన్నా!" అన్నాను బిడియంగా.

"ఆ బిడియమే వద్దంటాను. అందుకయినా నువ్వు నలుగురిలో తిరగాలి" శాసించింది అమ్మ.

తప్పదని నీలం ప్యాంటు, లైట్ నీలం చొక్కా వేసుకున్నాను. అమ్మ ఎగా దిగా చూసింది.

"నీ షర్ట్లన్నీ ఏమయ్యాయిరా?"

"వాడు పెరుగుతున్నాడు. వాడిష్టం వచ్చిన చొక్కాయి వేసుకోనియ్యి." అన్నారు నాన్న 'ఆపత్ బాంధవా, అనాథ రక్షకా'! అని నాన్న కాళ్ళపై పడాలనిపించిందా క్షణంలో

పువ్వుల చొక్కాలు ఎందుకు మానివేసానో చెప్పినా అర్థం కాదు అమ్మకి. పెళ్ళివారింట చేరాము

అప్పటికే కన్యాదానం ప్రారంభించారులా ఉంది. ఒక అందమైన అమ్మాయి మమ్మల్ని ఆహ్వానించింది. వెళ్ళి కూర్చున్నాము.

నేను పెళ్ళి తతంగం కాక దిక్కులు చూస్తున్నాను. ఇంతలో పెద్దగా నవ్వులు వినిపిస్తే అటు తిరిగాను.

మా నాన్న, మరో అతను ఒకరిని ఒకరు కౌగిలించుకుని మురిసి పోతున్నారు

"ఏడిరా నీ సుపుత్రుడు? వాడ్ని రెండేళ్ళ వాడు చూశాను" అన్నాడాయన.

"రాజా ఇడిగో అంకుల్ రామచంద్ర మూర్తి ..." నన్ను పరిచయం చేశారు నాన్నారు.

"నమస్తే..." చేతులు దగ్గరకు చేరాయి కాని, నోట్లో నుండి మాట రాలేదు. అతన్నే చూస్తూ నిల్చున్నాను

"అంకుల్ పెద్దమ్మాయి పెళ్ళి కూతురు. పెద్దాఫీసరు..." వివరాలు చెప్పాడు నాన్న.

అతను నన్ను గుర్తించలేదేమో! ఓ నవ్వు నవ్వి వెళ్ళిపోయాడు. నాకు మతిపోయింది. మనిషిని పోలిన మనుష్యులుంటారేమో... ఏమో... అనుకుంటుండగానే భోజనాలకు పిలుపు వచ్చింది.

భోజనాలు అయ్యాయి. నాన్న వెళ్తానని మరోసారి అతన్ని కౌగిలించుకున్నాడు.

"మా పెద్దాడు డ్రాప్ చేస్తాడు" అన్నాడాయన కారు దగ్గరకొచ్చి ఉలిక్కిపడ్డాను అదే కారు. నాకు గమ్మత్తుగా అనిపించింది. నా కంటే పెద్ద పిల్లలున్న వ్యక్తికిదేం బుద్ధి. నేను అతని భార్యను చూచాను, చాలా అందకత్తె ఆవిడ. మరి అతనికదేం [illegible] !

గదికి రాగానే అమ్మ, నాన్న వెళ్ళిపోయారు. నా అనుభవం దాచుకోలేక పోయాను. స్నేహితులకు చెప్పాను

"ఉత్త పశువురా, అతను అంత పెద్ద ఆఫీసరు! అందమైన భార్య, పిల్లలు. ఇదేం బుద్ధి." అన్నాను కసిగా.

"ఒరేయ్! పశువును అంతలా తీసి పార వెయ్యకురా. దానికి అన్ని వేళ్ళలా వాంఛలు కలుగవులు..." మా అందర్లోకి కాస్త పెద్దవాడయిన కాశ్యప్ అన్నాడు.

"అయ్యో పాపం! పసివాడు!" అజిత్ టీజింగ్‌గా నా బుగ్గలు నిమిరాడు. ఇప్పుడు వాళ్ళకో ఆయుధం దొరికింది. వాళ్ళు నాకు కనబడితే 'పాపం! పసివాడు!' అంటూ ఈ విషయం అందరికీ చెబుతూ ఉంటారు. కాని నాకు పజిల్గా మిగిలిన వ్యక్తి రామచంద్రమూర్తి! ఆయనకిదేం వ్యసనం!!

